పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- ఎంపీ ఎన్నికల ప్రవర్తన నియమావలిపై అధికారులకు అవగాహన సమావేశం

వనపర్తి, మార్చి 18 : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు పార దర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రచార కాన్వాయ్‌లో 10 కార్లకంటే ఎక్కువ పెట్టడానికి వీలులేదన్నారు. ప్రచారానికి సంబంధించి అన్ని అనుమతులు సువిధ పోర్టల్ ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని, మీడియాలో ప్రచారానికి ముందస్తు అనుమతి తీసుకోవాలని వివరించారు. పార్లమెంట్ అభ్యర్థి ప్రచారానికి గరిష్ఠంగా రూ.95లక్షలు వరకు ఖర్చు చేసుకోవ చ్చునని తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని కలెక్టర్ కోరారు. దివ్యాం గులు, వయో వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు ఓటును విని యోగించుకొనేలా జిల్లా సంక్షేమశాఖ ప్రత్యేక చొరువ తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఎన్నికల్లో 85ఏండ్లు పై బడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఈసీ కల్పించిందని, దానిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో 296, 11ఆగ్ల లరి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లా మొత్తంలో 563 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలి పారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్, ఆర్డీవో పద్మావతి, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీబాయి, దివ్యాంగుల హక్కుల సంఘం సభ్యులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధన ప్రభావాన్ని నిలువరించాలి

వనపర్తి, మార్చి 18 : ఎన్నికల్లో ధన ప్రభావాన్ని , ప్రలో భాన్ని నిలువరించేందుకు బ్యాంక్ అధికారులు ఎన్నికల ప్రవ ర్తన నియమావళికి అనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ తేజ స్‌నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లాలోని బ్యాంకర్లతో కలెక్టర్ సమా వేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్ , నగేశ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

ఎన్నికలప్రవర్తనని యమావళిపైస మీక్షని ర్వహిస్తున్న వనపర్తికలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

ఎన్నికల విధులకు లోబడి పనిచేయాలి

ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల నిబంధనలకు లోబడి విధు లను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వెబ్ ఎక్స్ మీటింగ్ ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఉద్యోగుల పాత్రపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పై వివరించారు. అధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఏదైనా పార్టీ కార్యక్ర మాలు, ర్యాలీలో పాల్గొన్నట్లు లేదా ప్రజాప్రతినిధితో జిల్లాలో గానీ ఇతర ప్రాంతంలో గానీ కలిసినట్లు తెలిస్తే ఎన్ని కల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద పరిగిణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ అధి కారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీ వోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డి మృతికి నివాళి

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల

గోపాల్‌పేట, మార్చి 18 : మండలకేం ద్రానికి చెందిన రాకాసి రవీందర్‌రెడ్డి (57) ఆదివారం మృతిచెందాడు. సోమ వారం నిర్వహించిన అంత్యక్రియల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజనరెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి పాల్గొన్నారు. మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుడి కుటుం బాన్ని పరామర్శించారు.

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

విద్యార్థినులతో మాట్లాడుతున్నజీ సీడీవోసుబ్బలక్ష్మి

చిన్నంబావి, మార్చి 18 : విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని జీసీడీవో సుబ్బలక్ష్మి సూచించారు. మం డల కేంద్రంలోని కేజీబీవీని సోమవారం ఆమె తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా అడుగులు వేసి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. అదే విధంగా విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, విద్యార్థులకు పాఠ్యాంశాలను అర్థమయ్యే విధంగా బోధించాలని ఎస్‌వో, సిబ్బందికి సూచిం చారు. కార్యక్రమంలో ఎస్‌వో రమాదేవి, ఉపాధ్యాయినులు తేజ, రాణి, ప్రశాంతి, మంజుల, ఆంజలి, శైలజ, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ ఎస్సై వెంకటేశ్

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 18: విద్యా ర్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసు కొని వాటిని సాకారం చేసుకోవాలని ఇటి క్యాల ఎస్సై వెంకటేశ్ తెలిపారు. సోమ వారం పదో పటాలంలోని జెడ్పీహెచ్‌ఎ స్‌ను సందర్శించారు. పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. చదువులో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాకారం చేసుకోవాలని విద్యార్థుకు సూచించారు. అనంతరం ప రీక్ష రాస్తున్న 80మంది విద్యార్థులకు ఎర్ర వల్లికి చెందిన శ్రీనివాస్‌తో కలసి ప్యాడ్లు వితరణ చేశారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని కోరారు. కార్యక్ర మంలో హెచ్‌ఎంలు షాషావలీ, మహ బూబ్‌పాషా, పీసీ రాజు, యుగంధర్, రఫి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న అధ్యక్షుడు మోహనాచారి

వనపర్తి టౌన్, మార్చి 18: రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని స్వర్ణకారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని స్వర్ణకారుల సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు మోహనా చారి మాట్లాడుతూ అన్ని కులాల మాది రిగానే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కులవృత్తులను ప్రోత్స హించి చేయూతనివ్వాలని కోరారు. సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రమేశాచారి, వరదాచారి, శివ, వెంకటేశ్ ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో కాన్పుల సంఖ్య పెంచాలి

గద్వాలటౌన్, మార్చి 18 : ప్రభుత్వ దవాఖానల్లో కాన్పుల సంఖ్య పెంచేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ సూచిం చారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మాతా శిశు మరణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమా దకర స్థితిలో ఉన్న గర్భిణులకు జిల్లా దవాఖానలో నిపుణులైన వైద్యులతో పరీ క్షలు నిర్వహించి చికిత్స ఇప్పించాలని ఆశ లకు సూచించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, వైద్యాధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటిఎద్దడిపై ప్రత్యే దృష్టిసారించాలి

అయిజ, మార్చి 18: వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిం చాలని ఎంపీడీవో వెంకటయ్య కార్యాద ర్శులను ఆదేశించారు. సోమవారం పట్ట ణంలోని ఎంపీడీవో సమావేశం హాలులో ఎంపీపీ ప్రహ్లాదరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో విధాన పరమైన నిర్ణయాలు లేకుండా నీటి ఎద్ద డిపై ప్రధానంగా చర్చించారు. పంచా యతీ నిధులతో పల్లెల్లో బోర్లు, మోటా ర్లను మరమ్మతులు చేపట్టి, నీటి సరఫ రాకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమా వేశంలో ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ ఒకరు మృతి

వనపర్తి, మార్చి 18 : రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం మండ లంలోని పెద్దగూడెం గ్రామ శివారులోని డబుల్ బెడ్రూంల సమీపంలో చోటుచేసుకున్నది. స్థాని కుల కథనం ప్రకారం కొత్తకోట మండలం మిరా సిపల్లి గ్రామానికి చెందిన ఎల్లపు దినేశ్(27) హమాలీ పని ముగించుకొని బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొన్న ఘట నలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ఎల్లపు గణేశ్‌కు గాయాలయ్యాయి. 100కు డయల్ చేసి జిల్లా దవాఖానకుతర లించారు.

దాడిపై కేసు నమోదు

గద్వాల అర్బన్, మార్చి 18 : ఇద్దరి వ్యక్తులపై కొంత మంది దాడి చేసిన ఘటన జిల్లా కేంద్రంలో సోమవారం చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం జిల్లా కేంద్రానికి చెందిన కేశవ్ కుమార్ రాధా కృష్ణ కాలనీలో ఒక ఇంటిని కొనుగోలు చేసి వాటిని మర మ్మతులు చేయిస్తున్నాడు. మర మ్మతుల్లో భాగంగా దుమ్ము పక్కన ఉన్న నాగ రాజు ఇంటిల్లోకి వెళ్ల డంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొ న్నది. దీంతో నాగ రాజు అతని స్నేహి తులు శశిధర్‌రెడ్డి మరి కొంతమంది కలిసి కేశవ్ కుమార్, అతని కొడుకు వైభవ్ కుమార్‌పై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మే ర కు . . కే సు నమోదు చేసి దర్యాప్తు చేపట్టను న్నట్లు ఎస్సై శ్రీని వాస్ పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ అగు రమేష్ భండారి తండ్రి జావీర్ చాంద్, పాత బస్టాండ్, కర్నూలు వారి తరుపున తెలియజేయడం ఏమనగా, ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూమిని కొనడానికి వద్ద రామగోపాల్ ఆచారి తండ్రి వి. వద్యుయ్యాచారి, బైరెడ్డి రైస్‌మిల్ దగ్గర, కర్నూలు వారి నుండి విక్రయ ఖరారు నామ వ్రాయించు కున్నాడు. సదరు షెడ్యూలు దాఖాల భూమి పై ఎవ్వరికైనను ఎలాంటి హక్కు, అధికారములు, కోర్టు కేసులు ఏమైన ఉన్నను ఈ ప్రకటన తేది నుండి వారం రోజుల లోపల సరియైన ఆధారములతో నన్ను సంప్రదించగలరు, లేనిచో ఎవ్వరికి ఎలాంటి అభ్యంతరములు లేవని క్రింది షెడ్యూలు భూమిని నా క్లయింటు రిజిష్టర్ చేయించుకొనును. తరువాత ఎలాంటి అభ్యంతరములు వచ్చినను చెల్లనేరవని ఇందు మూలముగా తెలియజేయడం అయినది.

SCHEDULE

Item No.1: Land bearing Sy.Nos.125/D/1/1/2, an extent of Ac 0.22 guntas of Chinna Potulapadu Village, Manopadu Mandal, Jogulamba Gadwal District, within the following boundaries. **East**: Manopadu Road; **West**: Land of Yenkanna; **North**: Land of V. Rama Gopal Achari; **South**: Land of Srinivasulu.

Item No.2: Land bearing Sy.Nos.125/D/2, an extent of Ac 3.00 guntas of Chinna Potulapadu Village, Manopadu Mandal, Jogulamba Gadwal District, within the following boundaries. **East**: Manopadu Road; **West**: Land of Yenkanna; **North**: Vaagu; **South**: Land of M.Srinivasulu.

ఇట్లు
M. Sanjeeva Reddy, Advocate,
H.No. 43-262-1M, N.R.Peta, Kurnool, Cell: 94402 92365

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపు

- జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

మానవపాడు, మార్చి 18 : గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమె రాల ఏర్పాటుతో నేరాలు అదుపులోకి వస్తాయని ఎస్పీ రితి రాజ్ అన్నారు. మండలంలోని పల్లెపాడు గ్రామంలో గ్రామ రైతు సంఘం నాయకుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం ఎస్పీ ప్రారంభించారు. రైతు సంఘం నాయకులు గ్రామ భద్రతకు 12 సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రవి బాబు, రైతు సంఘం అధ్యక్షుడు సత్యారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వ్యక్తి మృతి

గోపాల్‌పేట, మార్చి 18 : మద్యం తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు..మండలకేంద్రానికి చెందిన విష్ణు (52) ఆదివారం సాయంత్రం మద్యంలో నీళ్లు కలుపు కోకుండా రెండు గ్లాసులు తాగి కింద పడిపోయాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో అతడిని కుటుంబ సభ్యులు వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సోమవారం మృతుడి కుమారుడు గణేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, వనపర్తి ప్రభుత్వ దవాఖానలో మృతదేహా నికి పోస్టు మార్టం చేయించి, కుటుంబ సభ్యులకు అప్పగిం చినట్లు ఎస్సై తెలిపారు.

మండల టాపర్లకు నగదు పారితోషికం

మల్దకల్, మార్చి 18 : మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పదోతరగతిలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థు లకు బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శేషంపల్లి నర్సిం హులు నగదు ప్రోత్సాహకం అందజేయనున్నట్లు సోమ వారం ప్రకటనలో తెలిపారు. మండల టీపర్‌గా నిలిచిన విద్యార్థికి రూ.10వేలు, సెకండ్ ర్యాంకర్‌కు రూ.8 వేలు, థర్డ్ ర్యాంకర్‌కు రూ.6వేల నగదును అందజేస్తాన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల అర్బన్, మార్చి 18 : ఎన్నికల ప్రవర్తననా నియ మావళిని ప్రతిఒక్కరూ తప్పకుండా పాటించాలని, ఎన్ని కలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్‌లోవివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వివ రిస్తూ, ఎంపీ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈనెల 16వ తేదీన షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమా వళి అమల్లోకి వచ్చిందన్నారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు సమావేశాలు నిర్వహించేందుకు సువిధ పోర్ట ల్‌తో అనుమతులు పొందవచ్చని తెలిపారు. పత్రికల్లో ప్రక టనల కోసం ఎంసీఎంసీ ద్వారా అనుమతులు పొందాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమణలపై సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావే శంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ యాజమాన్యంని బంధనలుపా టించాలి

- వనపర్తి అదనపు కలెక్టర్ నగేశ్

వనపర్తి, మార్చి 18 : జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ యజమానులు ప్రజాప్రాతినిధ్య చట్టం, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడి పనిచేయాలని అదనపు కలెక్టర్ నగేశ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రింటింగ్ ప్రెస్ యాజమా నులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామగ్రిని ముద్రించాలని ఆదేశించారు. ఎన్నికల కరపత్రాలు పోస్టర్లు, ఫ్లెక్సీలు ఇతర మెటీరియల్ ముద్రించేటప్పుడు తప్పనిసరిగా ప్రింటర్స్, ప్రచురణకర్త పేర్లు, చిరునామా, సెల్‌ఫోన్ నెంబర్లు స్పష్టంగా కనిపించేలా ముద్రించాలన్నారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యాజమా నులు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు ముందైన వాటి ముద్రణ చేసేముందు నిర్దేశించిన ప్రొఫార్మాల్లో సెక్షన్ 127ఏ (2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషన్ పొందా లన్నారు. ఎక్కడైనా నిబంధనలను ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. సమావేశంలో ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ యాజమా నులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి.. ఇద్దరు విద్యార్థులకు గాయాలు

- 'పది' పరీక్షకు హాజరుకాలేని విద్యార్థులు

మానవపాడు, మార్చి 18: పదో తరగతి పరీక్షలకు హాజ రయ్యేందుకు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు విద్యార్థులకు గాయాలై పరీక్షకు హాజరుకాలేని ఘటన మానవపాడు మండలంలో చోటుచేసుకున్నది. సోమవారం గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని చిన్నపోతులపాడుకు చెందిన ప్రవీణ్, మధు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి చేరుకునేందుకు బైక్‌పై బయలుదేరారు. మార్గమధ్యంలోని చెన్నిపాడు, పోతుల పాడు మధ్యలో బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ప్రమా దంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్తులు మానవపాడు దవాఖానకు తరలించారు. అనంతరం మెరు గైన చికిత్స కోసం కర్నూల్ దవాఖానకు తీసుకెళ్లారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం, రోడ్డుమార్గం గుంతలమయంగా ఉండడంతో విద్యార్థులు ప్రమాదాల బారినపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజావాణికి 7ఫిర్యాదులు

ఫిర్యాదులుసీ స్వీకరిస్తున్న ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, మార్చి 18 : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 7 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి చెప్పారు. ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. పరస్పర గొడవల ఫిర్యాదులు 2, భార్యాభర్తల ఫిర్యాదులు 2, భూ తగాదా ఫిర్యాదులు 3 మొత్తం 7 ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు.

రెండు దుకాణాల్లో చోరీ

వడ్డేపల్లి, మార్చి18: శాంతినగర్‌లోని పైపాడుకు వెళ్లే దారిలో ప్రధాన రోడ్డు పక్కన ఉన్న రెండు దుకాణాల్లో ఆదివారం రాత్రి చోరీ చోటుచేసుకున్నది. పైపాడు మల్లి కార్జున్‌కు చెందిన జిలేబీ దుకాణంలో జిలేబీ తయారీకి ఉపయోగించే సామగ్రితోపాటు పిండి సంచులు, చక్కెర, మైదా సంచులు, నూనె డబ్బాలను ఎత్తుకెళ్లారని బాధి తుడు వాపోయాడు. అలాగే సమీపంలోని ఏసుకు చెందిన కిరాణం డబ్బాలో కూడా చోరీ జరిగిందని స్థాని కులు తెలిపారు. వారం కిందట శాంతినగర్‌లో ఒక ఇంట్లో పట్టపగలే చోరీ జరుగగా బంగారు, వెండి, నగదు పోయిన విషయం తెలిసిందే. పోలీసులు గస్తీ పెంచా లని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. సీసీ కెమెరాలను పెట్టుకో వాలని వ్యాపారులకు పోలీసులు ఉచిత సలహా ఇస్తున్నా రని పట్టణ ప్రజలు వాపోతున్నారు.

ప్రశాంతంగా పదోతరగతిపరీ క్షలు

- కేంద్రాలను తనిఖీ చేసిన వనపర్తి కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు

వనపర్తి టౌన్/ గద్వాల టౌన్, మార్చి 18 : వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల వ్యాప్తంగా సోమవారం పదో పరీక్షలు ప్రారంభమయ్యాయి. వనపర్తి జిల్లాలో మొదటి రోజు తెలుగు పరీక్షకు 99శాతం విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 6,907 మంది విద్యార్థులకు గానూ 6,887మంది హాజరు కాగా 20మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 33కేంద్రాల వద్ద పరీక్షను పకడ్బందీగా నిర్వహిం చారు. ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రానికి విద్యా ర్థులు చేరుకున్నారు.విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించాకే పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. 5 నిమిషాల అదనపు సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 41 పరీక్షాకేంద్రాల్లో 7,232 మంది విద్యార్థులకుగానూ 7,179మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. 33మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలి పారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపరిం టెండెంట్లు, డిపార్టుమెంట్ అధికారులు పరీక్షలను పర్యవేక్షిం చినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్లు

పదో తరగతి పరీక్ష కేంద్రాలను వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యా ర్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను అడిగి తెలుసుకు న్నారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ నగేశ్ పరీక్షా కేంద్రా లను పరిశీలించారు.

టెన్త్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

గద్వాల అర్బన్, మార్చి 18 : పదో తరగతి వార్షిక పరీ క్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 41ప రీక్షా కేంద్రాల్లో సోమవారం మొదటి రోజు పదోతరగతి పరీ క్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా తాగు నీరు, విద్యుత్, మరుగుదొడ్లు, అత్యవసర మందులు అందు బాటులో ఉంచాలని సూచించారు. భద్రతా సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి పంపాలని, సెల్‌ఫోన్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరైన భద్రత మధ్య ఎస్కార్ట్‌లో తరలించాలని సూచించారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, మార్చి 18: పదో తరగతి పరీక్షలు సోమ వారం ప్రారంభమయ్యాయి. భద్రతా ఏర్పాట్ల మధ్య అధి కారులు పకడ్బందీగా నిర్వహించారు. అలంపూర్ పట్టణంలో రెండు పరీక్షా కేంద్రాలకుగానూ 311మంది విద్యార్థులం దరూ హాజరయ్యారని ఎంఈవో అశోక్‌కుమార్ తెలిపారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, మార్చి18 : శాంతినగర్‌లోని మూడు సెంటర్లలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. జెడ్పీ హెచ్‌ఎస్‌లో 260కిగానూ 257మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. రవీంద్ర పాఠశాల సెంటర్‌లో 158 మంది కిగానూ 157 మంది హాజరయ్యారు. రాఘవేంద్ర పాఠశా లలో 259కిగానూ వందశాతం హాజరయ్యారని ఎంఈవో నర్సింహ తెలిపారు. సీఐ రత్నం, ఎస్సై సంతోష్ పరీక్షా కేంద్రాలను సందర్శించి సూచనలు చేశారు.

ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల, మార్చి 18: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో చాగా పురం, ఉదండాపురం, మునుగాల, సాతర్ల, వావిలాల, వేముల, అలాగే మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలకు చెందిన 199మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఒక్క విద్యార్థి పరీక్షకు హాజరుకాలేదని 198 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఎంఈవో రాజు తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్‌గా వెంకటేశ్, డిపార్ట్‌మెంటల్ అధికారిగా వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

ఉండవెల్లి, మార్చి 18: మండల కేంద్రంలోని పదో తర గతి మూడు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్‌స్క్వాడ్ రాజు సోమ వారం తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 137మంది విద్యార్థులు, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల కేంద్రంలో 150మంది విద్యార్థులు, మండల ప్రజాపరిషత్ కేంద్రంలో 132మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరిం టెండెంట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెం ట్‌లు అమరేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, నిర్మలజ్యోతి తదిత రులు పాల్గొన్నారు.

మొదటిరోజు ప్రశాంతం

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 18: ఎర్రవల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో మొదటి రోజు పదో తరగతి పరీక్ష ప్రశాం తంగా ముగిసింది. ఎర్రవల్లి చౌరస్తా పదో పటాలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మొత్తం 122 మంది విద్యార్థులకు 121 మంది హాజరయ్యారు. కోదండాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 145 మంది విద్యార్థులు, కొండేరు జెడ్పీహెచ్‌ఎస్‌లో 145మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, మార్చి 18: మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ బాలుర